క్లుప్తంగా

నేడు కార్యాలయాలు ప్రారంభం

సిద్దవటం : మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను గురువారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు ప్రారంభిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు మండలంలోని పొన్నవోలు గ్రామ పంచాయతీలో రైతు భరోసా కేంద్రం, పాల కేంద్రాలను ప్రారంభిస్తారన్నారు. అలానే జ్యోతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్, సిద్దవటంలోని గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభిస్తారన్నారు. 10.30 గంటలకు సిద్దవటం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరవుతారన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు మాధవరం – 2 గ్రామ సచివాలయంలో జరిగే ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు.

విజయవాడ బస్సు సర్వీసు వేళల్లో మార్పు

రాజంపేట : రాజంపేట – విజయవాడ మధ్య నడిచే సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు వేళలు మార్పు చేశారని డిపో మేనేజర్ జి.రమణయ్య బుధవారం తెలిపారు. గతంలో రాజంపేటలో విజయవాడకు 8 గంటలకు బయలుదేరేదని, ఈ సమయంలో ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారని, అందువలన రాత్రి 9 గంటలకు బస్సు బయలుదేరే విధంగా ఏర్పాటు చేశామన్నారు. అలాగే విజయవాడ నుంచి రాజంపేటకు వచ్చే బస్సు రాత్రి 8 గంటలకే బయలుదేరుతుందన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు



దేవాదాయశాఖ అధికారి విశ్వనాథ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పుల్లంపేట : మండల కేంద్రంలోని శ్రీ పర్వతవర్దని శాంతిలింగేశ్వరస్వామి శివాలయం పురాతన ఆలయం కావడంతో తిరుమల, తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 10 లక్షలు నిధులు కేటాయించినట్లు జిల్లా దేవాదాయశాఖ అధికారి విశ్వనాథ్ తెలియజేశారు. బుధవారం శాంతిలింగేశ్వరస్వామి ఆలయాన్ని వారు దర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో విశ్వనాథ్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి జయరాములు, భూగర్భ జలశాఖ అధికారి ప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వంట సామగ్రి అందజేత

లక్కిరెడ్డిపల్లె : మాలధారులు అన్నదానం నిమిత్తం వంట సామగ్రిని అందజేశారు. మండల పరిధిలోని నామాల గుట్టపై ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ స్టూడియో, బాలాజీ ఫ్యాన్సీస్టోర్ దాతలు శ్రీకాంత్, సురేష్‌లు బుధవారం రూ. 10 వేలు విలువచేసే వంటసామగ్రిని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో గురుస్వామి, వెంకటేష్, చెల్లు గంగరాజు, నాగేంద్ర, సుధీర్‌ల వెంకటరామరాజు, ఆంజనేయులు, బుజ్జి, నందిబాబు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదును అందిస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు : డయాలసిస్‌తో బాధపడుతున్న వ్యక్తికి రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి బుధవారం ఆర్థికసాయం చేశారు. నియోజకవర్గంలోని ఓబులవారిపల్లెకు చెందిన గ్రేసమ్మ గత 2 సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు రమణారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ బాధితురాలికి రూ. 20 వేలు ఆర్థికసాయం ప్రకటించగా, రమణారెడ్డి కుటుంబ సభ్యులకు నగదును అందించారు.

గంగమ్మ ఆలయంలో అగ్ని ప్రమాదం



అగ్నిప్రమాదంలో కాలిబూడిదైన అమ్మవారి పట్టుచీరెలు, ఇతర సామగ్రి

రాయచోటి టౌన్ : పట్టణ పరిధిలోని గాలివీడు రోడ్డులో ఉన్న గంగమ్మ తల్లి ఆలయంలో అగ్ని ప్రమాదం జరిగింది. అమ్మవారి విగ్రహంతో పాటు అమ్మవారిని అలంకరించే పట్టుచీరెలు, ఇతర పూజా సామగ్రి దగ్ధం అయ్యాయి. బుధవారం ఉదయం ఆలయానికి వెళ్లిన అయ్యప్ప భక్తులు ఈ సంఘటనను గుర్తించారు. వెంటనే పూజారి రామమూర్తికి తెలియజేయడంతో ఆయన వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా, అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అలాగే మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ పూజారి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జగనన్న ప్రభుత్వంలో పారదర్శక పాలన

- సమస్యల పరిష్కారానికి మండలాలకే జిల్లా అధికారులు
- ఓబులవారిపల్లెలో 'జగనన్నకు చెబుదాం'
- పాల్గొన్న ప్రభుత్వ విప్ కొరముట్ల, జేసీ ఫర్మాన్, ఆర్డీఓ రామకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



అండర్ బ్రిడ్జి పనుల ప్రారంభిస్తున్న విప్ కొరముట్ల, సాయికిషోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పారదర్శక పాలన అందిస్తున్నామని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ×జగనన్నకు చెబుదాం‡కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కొరముట్ల జేసీ ఫర్మానా అహ్మద్ ఖాన్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. సచివాలయల ఏర్పాటుతో పాలనను ప్రజల వద్దకే తీసుకొని వచ్చారన్నారు. గత ప్రభుత్వలలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవాడనికి జిల్లా అధికారుల వద్దకు వెళ్లేవారని ప్రస్తుతం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులే ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మండలానికి వస్తున్నారన్నారు. అనంతరం మండలం నలూమూల నుంచి వందలాది మంది ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖ అధికారులుతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ చీర్ల నాగమ్మ, జెడ్పీటీసీ లక్ష్మినరసయ్య, సర్పంచ్ ఎస్పీ జయపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఓజీ శ్రీనివాసులరెడ్డి, వైస్ ఎంపీపీలు జి.గౌరిశంకర్‌రాజు, కొమ్మురు సుమిత్ర, తహసీల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీఓ విజయారావు, టి.కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు సానుగారి సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభం

మండల కేంద్రంలోని పున్నాటివారిపల్లె అండర్ బ్రిడ్జి పనులను బుధవారం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి ప్రారంభించారు. దాదాపు రూ.9.70 కోట్ల వ్యయంతో రైల్వే అండర్ బ్రిడ్జి పనులను చేపట్టనున్నారు. సర్పంచ్ జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో అండర్ బ్రిడ్జి పనులు చేపట్టామని తెలిపారు. అనంతరం సంవత్సరాలుగా పరిష్కారం కాని ఓబులవారిపల్లె అండర్ బ్రిడ్జిని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఓజీ శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ జయపాల్‌రెడ్డి, ఎస్పీ శివరెడ్డి, పిచ్చిరెడ్డి, పట్టాభిరెడ్డి, పీస్ రామసుబ్బారెడ్డి, సంజీవరెడ్డి, జిల్లా వక్‌బోర్డు డైరెక్టర్ సుంకేసుల రఫీ, నందలూరు వెంకటసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ కొమ్మూరు సుమిత్ర, రవీంద్రారెడ్డి, పున్నాటి ఈశ్వర్‌రెడ్డి, టి.శివరెడ్డి, పుల్లారెడ్డి, పున్నాటి కృష్ణరెడ్డి, టిరాజశేఖర్‌రెడ్డి, వెంకటరమణ, మైనారిటీ నాయకులు షేక్ మౌల, సయ్యద్ ఖాసీం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిభావాన్ని అలవరుచుకోవాలి

లక్కిరెడ్డిపల్లె : ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవరుచుకోవాలని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దిన్నెపాడు వడ్డిపల్లిలో నిర్మాణంలో ఉన్న నూతన రామాలయంకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు దిన్నెపాటి హరినాథరెడ్డి రూ. 52 వేలు నగదును మాజీ ఎమ్మెల్యే చేతులమీదుగా గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హరినాథ్ రెడ్డి, గజేంద్ర రెడ్డిలను దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, రామాంజనేయులు, వెంకటరమణ, నారాయణ, సుబ్బరాయుడు, మదన్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, దాతలను సత్కరిస్తున్న ఆలయ కమిటీ, గ్రామస్తులు

ప్రధాన కూడళ్లలో సుందర నిర్మాణాలు

రాయచోటి : జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో సుందరమైన నిర్మాణాలతో తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటిలోని తన కార్యాలయంలో మున్సిపల్, ఆర్ అండ్ బీ, ప్రజారోగ్య, ఎన్‌హెచ్ అధికారులతో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషాతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నేతాజీ సర్కిల్, మున్సిపల్ ఆఫీసు, ఎన్‌జీఓ కాలనీ, అబ్దుల్‌కలాం విగ్రహం, గున్నికుంట్ల సర్కిల్, వేంపల్లె క్రాస్ రోడ్డుల వద్ద సుందరమైన సర్కిల్స్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. కలెక్టరేట్ వద్ద రోడ్డుకు రెండు వైపులా బస్ షెల్టర్లు నిర్మాణాలను చేపట్టాలన్నారు. బస్‌స్టాండ్ దగ్గర డ్రైనేజీ, ఎస్ఎన్ కాలనీలో ప్యాచెస్ పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఠాణా వద్ద కల్వర్టు డ్రైన్, బ్యాలెన్స్ డ్రైనేజీ పనులు, ఠాణా నుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు నాలుగు వరుసల రహదారిలో విద్యుత్ స్ట్రీట్ లైట్లు, గున్నికుంట్ల రహదారి మార్గంలో పెండింగ్‌లో ఉన్న స్ట్రీట్‌లైట్లను త్వరితగతిన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అధికారులను శ్రీకాంత్‌రెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ద్వారక కన్‌స్ట్రక్షన్ ప్రభాకర్‌రెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ వెంకటసుబ్బయ్య, ఏఈ గిరీశ్వరరావు, మున్సిపల్ డీఈ సుధానాయక్, ఏఈ కృష్ణారెడ్డి, పబ్లిక్ అండ్ హెల్త్ డీఈ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ మరమ్మతుకు విరాళం



మరమ్మతులకు నోచుకోనున్న ఆలయ గోపురం

పెనగలూరు : మండల కేంద్రంలోని నయినాదీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న కామాక్షమ్మ ఆలయ గోపురం మరమ్మతుల నిమిత్తం రూ. 2,00,116లు విరాళం అందించినట్లు పురోహితుడు చెంచు సుబ్బనరసయ్య, ఆలయ చైర్మన్ పంచేటి సుబ్బారెడ్డిలు తెలిపారు. పెనగలూరుకు చెందిన కొత్త పెద్దకృష్ణయ్య, సుబ్బమ్మల తనయుడు మధు ఈ విరాళం అందించినట్లు వారు తెలిపారు. గోపురం చుట్టూ విగ్రహాలతోపాటు మరమ్మతులు చేసి రంగులు కూడా వేయనున్నట్లు వారు తెలిపారు.

పాఠశాలలకు వంట పాత్రలు

పెనగలూరు : మండలంలోని పాఠశాలలకు జగనన్న గోరుముద్ద వండించే పాత్రలను బుధవారం సరఫరా చేశారు. మండలంలో కస్తూర్బా పాఠశాల మినహా 68 పాఠశాలలకు ఈ పాత్రలను అందించారు. బియ్యం పంపిణీ చేసే వాహనాలు ద్వారా ప్రతి పాఠశాలకు ఈ పాత్రాలను అందించారు. వంట ఏజెన్సీ సభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి నూతన అందించడంతో కృతజ్ఞతలు తెలిపారు.

పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్



ఆలయ నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి

సుండుపల్లి (రాజంపేట) : పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. సుండుపల్లి మండలంలోని పెద్దినేని కాలువ గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సుండుపల్లె మండలం పెద్దినేని కాలువలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు బెరుపల్లి రఫీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను నాయకులతో కలిసి మేడా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబం అంటే మాట తప్పని, మడమ తిప్పరని, తమది చేతల ప్రభుత్వమని కొనియాడారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజలకు ఏ లోటు రాకుండా కుటుంబసభ్యుడిలా చూసుకుంటున్నారన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

మండలంలోని గుండ్లపల్లి హరిజనవాడలో శ్రీ సీతారామ ఆలయం, అలాగే కేతిరెడ్డిగారిపల్లిలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. టీటీడీ వారి సహకారంతో నిర్మిస్తున్న ఈ ఆలయాల నిర్మాణాలకు ఒక్కో గుడికి రూ. 10 లక్షలతో నిర్మాణాలు చేయనున్నారు. కార్యక్రమంలో సుండుపల్లి ఎంపీపీ రాజమ్మ, జెడ్పీటీసీ ఇస్మాయిల్, కన్వీనర్ రామస్వామి రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామస్వామి రెడ్డి, రెహమాన్ ఖాన్, వైఎస్సార్ సిపి మండల నాయకులు శ్రీనివాసులు రెడ్డి, మూడుకు బాబు రెడ్డి, చింటూ రెడ్డి, పాపన్న గారిపల్లి బాబు రెడ్డి, బలరామరాజు, కృష్ణమోహన్ రెడ్డి, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

చేయూత అందించిన ఎమ్మెల్యే

నందలూరు (రాజంపేట) : లేబాక గ్రామ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గంగయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడంతో ఎంఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత మేడా రామకృష్ణారెడ్డి సహకారంతో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డిలు రూ. 5 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక కిట్లపై విచారణ



విచారణ చేస్తున్న డిప్యూటీ డీఈఓ రాజగోపాల్ రెడ్డి

ఓబులవారిపల్లె : ఉన్నతాధికారుల ఆదేశాలు మేర మండలంలో జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీపై విచారణ చేపట్టినట్లు కడప డిప్యూటీ డీఈఓ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో 179 మంది విద్యార్థులకుగాను 150 మందికి మాత్రమే జగనన్న విద్యాకానుకను అందించడం జరిగిందని, ఈ విషయంపై ఉన్నతాధికారులు మండల వ్యాప్తంగా జగనన్న విద్యాకానుకపై విచారణ చేపట్టాలని ఆదేశించారన్నారు. వారి ఆదేశానుసారం విచారణ చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం 200 జగనన్న విద్యాకానుక కిట్లు వ్యత్యాసం వచ్చిందన్నారు. రెండురోజులపాటు విచారణ అనంతరం పూర్తిస్థాయి నివేదికలను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు.

అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న మాలధారులు, దాతలు

రామాపురం : మండల కేంద్రంలోని శ్రీ హరిహర ఆలయంలో గత 20 రోజుల నుంచి దీక్షా పూజలు చేస్తున్న భక్తులకు బుధవారం నీలకంఠ్రావుపేటకు చెందిన మైనార్టీ నాయకుడు జాఫర్ ఖాన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాఫర్ మాట్లాడుతూ మాలధారులు ఎంతో పవిత్రంగా నిత్యం భక్తి భావాలతో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం నాకెంతో సంతోషంగా ఉందన్నారు.

'బత్యాలా.. నోరు అదుపులో పెట్టుకో'



మాట్లాడుతున్న పాపినేని విశ్వనాథరెడ్డి

రాజంపేట టౌన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు నోరు అదుపులో పెట్టుకోకుండా పదేపదే నోరు పారేసుకుంటే తరిమికొడతాం ఖబడ్దార్ అంటూ వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథరెడ్డి హెచ్చరించారు. చెంగల్‌రాయుడు ప్రభుత్వ రాజకీయ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు విశ్వనాథరెడ్డితోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లాలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దివంగత సీఎం వైఎస్. రాజశేఖర్‌రెడ్డి భిక్షతో ఎమ్మెల్సీ అయింది తప్పనిస్తే ప్రత్యక్ష రాజకీయాల్లో కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవని చెంగల్‌రాయుడు సజ్జల రామకృష్ణారెడ్డికి సవాల్ విసిరేంత స్థాయి లేదన్నారు. నీతో తాడోపేడో తేల్చుకునేందుకు మా పార్టీ కార్యకర్తలే సిద్ధంగా ఉన్నారని, నీవే డేటు, సమయం చెబితే రైల్వేకోడూరుకైనా, శెట్టిగుంటకైనా, తిరుపతికి అయినా వస్తామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించినా ఆయనకు సిగ్గురాలేదని విమర్శించారు. మూడు రోజులకో మారు రాజంపేటకు వచ్చి కులాల మధ్య చిచ్చుపెడుతూ రాజంపేటకు చీడపురుగులా మారిన చెంగల్‌రాయుడును తిరుపతి వరకు తరమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. వయస్సు పెరిగినా బుద్ధి మారని చెంగల్‌రాయుడు పద్ధతి మార్చుకోకుంటే చేతలకు పనిచెప్పాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు జెనుగు కృష్ణారావుయాదవ్, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, దాసరి పెంచలయ్య, మర్రి కళ్యాణ్, దండు గోపి, వడ్డే రమణలు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై దృష్టి పెట్టండి



సమీక్షిస్తున్న తహసీల్దార్ శ్రీధర్ రావు

పెనగలూరు : ఓటర్ లిస్టుపై దృష్టి పెట్టాలని తహసీల్దార్ శ్రీధర్ రావు అన్నారు. బుధవారం రెవెన్యూ సిబ్బందితో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ డబుల్ ఫోటోలు ఉన్న ఓటర్ లిస్టు జాబితా అందిందని వాటిని సవరించి జాబితా తయారు చేయాలన్నారు. ఒకే పేరుతో రెండు ఓట్లు ఉన్న వారి జాబితాను వీఆర్‌ఓలకు అందించామన్నారు. వీటిని సవరించి తుది జాబితా ఇవ్వాలన్నారు. సిబ్బంది అలస్యం చేయకుండా పనులు చేయాలన్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, ఆర్ఐ చంద్రమోహన్ రెడ్డి, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పది లీటర్ల సారా స్వాధీనం

పీలేరురూరల్ : పది లీటర్ల సారాతో పాటు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు సెబ్ సీఐ వై. గురుప్రసాద్ తెలిపారు. బుధవారం అందిన సమాచారం మేరకు మండలంలోని రేగళ్ల పంచాయతీ బోయపల్లె క్రాస్‌వద్ద దాడులు నిర్వహించారు. బోయపల్లెకు చెందిన శివ, రేగళ్లకు చెందిన రాధిక నుంచి సారా స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

కురబలకోట: మండలంలోని ఎర్రమద్దివారిపల్లె వద్ద ఐడీ మద్యాన్ని తరలిస్తున్న ఆర్. భూదేవి (57), ఎస్. ఉమేష్ (27)ను అరెస్టు చేసినట్లు మదనపల్లె ఎస్ఈబీ డీటీఎఫ్ ఎస్ఐ వై.బాబు బుధవారం తెలిపారు.

వంద శాతం పశు ఆరోగ్య కార్డుల పంపిణీనే లక్ష్యం



కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు

చిట్వేలి : పశు ఆరోగ్య కార్డులను పశువైద్యాధికారులు బుధవారం పంపిణీ చేశారు. చిట్వేలి మండలం కెవిఆర్ పురం గ్రామం నాగవరం పశువైద్యులు డాక్టర్ తేజశ్వనీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చిట్వేలి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు కేడీ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు రేషన్ కార్డుల తరహాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పశువులకు హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గ్రామాలలో పశువులకు, గొర్రెలకు, మేకలకు వంద శాతం హెల్త్ కార్డులు పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనంతరం కొన్ని అత్యవసర మందులతోపాటు వ్యాధి నిరోధక మందులను, టానిక్‌లను గ్రామ ప్రజలు తరపున అభ్యుదయ రైతు నాగిశెట్టి నాగేంద్రకు అందజేశారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలి

లక్కిరెడ్డిపల్లె : డిసెంబర్ 10వ తేదీన విజయవాడలో జరగబోయే అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ మహాసభను విజయవంతం చేయాలని అవుట్‌సోర్సింగ్ అన్నమయ్య జిల్లా చైర్మన్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ఆయనకు వివరించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులకంటే ఒక గంట అదనంగా పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం సమాన పనికి సమానవేతనం ఇస్తామని ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచి వారిని క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామ్మూర్తి నాయక్, జనరల్ సెక్రటరీ నాగరాజు, ట్రెజరీ నాగరాజు, జాయింట్ సెక్రటరీ పద్మనాభం, వెంకటరమణ, ఉమామహేశ్వరి, హుస్సేన్ సాబ్, పీరయ్య, వసంతకుమారి, పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం సీఎంగా జగనే ఉండాలి

- మేనిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ
- గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి



రాయచోటి: సంక్షేమ పథకాల బ్యానర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు

రాయచోటి : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 13వ వార్డు మహబూబ్‌బాషా వీధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషాతో కలసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. సచివాలయం పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాలను తెలిపే డిస్‌ప్లే బోర్డును, జెండాను ఆయన ఆవిష్కరించారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు హయాంలో చెప్పుకునే దానికి శాశ్వత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. జిల్లా కేంద్రం సమగ్రాభివృద్ధి చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, పీజీ సెంటర్ యూనివర్శిటీ, కేంద్రీయ విద్యాలయం తదితర అభివృద్ధి కార్యక్రమాలను జరుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, ఫయాజ్ అహమ్మద్, నవరంగ్ నిస్సార్, గౌస్‌ఖాన్, హసన్‌బాషా, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటం : రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ప్రజలు మళ్లీ పట్టం కట్టాలని జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డిలు తెలిపారు. మండలంలోని మాధవరం – 1 గ్రామ సచివాలయంలో బుధవారం సాయంత్రం స్థానిక సర్పంచ్ జానకిరామయ్య అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజా సమస్యలన్నింటిని పరిష్కరించారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఏకుల రాజేశ్వరిరెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, కె.వి. సుబ్బయ్య, టి.వి. సుబ్బారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె : అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచిన జగనన్నను మరోమారు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా జగనన్నను, రాయచోటి ఎమ్మెల్యేగా గడికోట శ్రీకాంత్‌రెడ్డిలను గెలిపించుకునేందుకు మనమందరం పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం గ్రామంలో నిర్వహించిన ఏపీకీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, కళ్యాణి ప్రభాకర్ రెడ్డిలతో కలసి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, సమరసింహారెడ్డి, సయ్యద్ అమీర్, నరసింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకటనారాయణ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : రాష్ట్రంలో జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని యండపల్లె సర్పంచ్ పోలు సావిత్రమ్మ, దిగువ అబ్బవరం సర్పంచ్ పైనేనటి ప్రభావతమ్మలు అన్నారు. బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని యండపల్లె, దిగువ అబ్బవరం గ్రామాలలో నిర్వహించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం రెండు చోట్ల పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు పల్లపు రమేష్, సైకం జయపాల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుపాల్ నాయుడు, ఎంపీడీఓ మల్‌రెడ్డి, ఈఓపీ ఆర్‌డి సురేష్, డీలర్ వెంకటరమణరెడ్డి, సుబ్బు, ఆంజనేయులు పాల్గొన్నారు.

చిన్నమండెం : మండల పరిధిలోని మల్లూరు గ్రామ సచివాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ శ్యామ్‌చంద్ర, మాజీ సర్పంచ్ అమ్మాజీలు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ చుక్క అంజనప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు బయారెడ్డి, వెంకట్రామిరెడ్డి, రమణ, బయారెడ్డి, గుర్రయ్య, ప్రసాద్, యశోద, శివారెడ్డి, కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నందలూరు (రాజంపేట) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సామాజిక సాధికారత సాధ్యమని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అధ్యక్షతన నాగిరెడ్డిపల్లి సచివాలయం – 1లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే డిస్‌ప్లే బోర్డు విజయభాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సయ్యద్ అమీర్, అన్నం నాగేంద్ర, పల్లె మాధవి, గొబ్బిళ్ల త్రినాథ్, కరీముల్లాఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె : మ్యానిఫెస్టోను అమలు చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవపట్ల గ్రామంలో జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దాదాపు రూ. 17 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అనంతరం వైఎస్సార్ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

రామాపురం : జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని బండపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం జరిగిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హత ఆధారంగా జగనన్న పాలనలో అందరికీ సంక్షేమ పథకాల లబ్ధి అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, సర్పంచ్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గాలివీడు : రాష్ట్ర సంక్షేమ రథసారధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైస్ ఎంపీపీ మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్‌మొహిద్దీన్, సర్పంచ్‌లు ఆవుల నాని, చెన్నకేశవరెడ్డిలు పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గోపనపల్లె గ్రామ సచివాలయంలో బుధవారం జెండాను ఎగురవేసి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, ఉమాప్రభాకర్, జానకి రామాంజులురెడ్డి, ఆంజనేయులురెడ్డి, వెంకటరెడ్డి, మైనార్టీ నాయకులు మహబూబ్‌బాషా, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.